# జీవితాంతం రాజకీయాలకు దూరంగా ఉంటా..



**హైదరాబాద్ పెన్ పవర్:** జీవితాంతం రాజకీయాలకు దూరంగా ఉంటానని మెగాస్టార్ చిరంజీవి సంచలన ప్రకటన చేశారు. "నో పాలిటిక్స్.. ఓన్లీ సినిమా.. జీవితాంతం కళామతల్లి సేవలోనే గడిపేస్తా"నని అన్నారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం సినిమా 'బ్రహ్మ ఆనందం' ప్రి రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిరంజీవి రాజకీయాలపై క్లారిటీ ఇచ్చారు. ఇటీవల ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి తదితరులను కలిసిన తర్వాత చిరంజీవిపై రాజకీయంగా విమర్శలు రావడం మొదలయ్యాయి.

- మిగతా 4లో...

10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం | 12 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వడ్డెర కాలనీ..




## భయంతో హడలెత్తిపోతున్న

# గ్రామం..!

## రాత్రి అయిందంటే ఇళ్లపై రాళ్ల వర్షం..

- మహబూబాబాద్ జిల్లా కేంద్రం వడ్డెర బస్తీలో భయాందోళనలో ప్రజలు..
- చీకటి పడితే చాలు బస్తీ నలుమూలల ఉన్న ఇండ్లపై రాళ్ళు పడుతున్నాయని ఆందోళనలో జనం..
- రాత్రంతా కంటి మీద కునుకు లేకుండా గస్తీ నిర్వహిస్తున్న గ్రామస్తులు..
- సాయంత్రం ఆరు దాటితే ఇళ్లపై పడుతున్న రాళ్ళ శబ్దాలతో కంపించి పోతున్న జనం..
- దీనికి తోడు రోజుకో ఇంటి ముందు పసుపు ముద్దలు, కొబ్బరికాయలు దర్శనమిస్తున్న వైనం..



ఇళ్ళముందు పసుపు ముద్దలు

అదో జిల్లా కేంద్రమే అయినప్పటికీ అక్కడి విచిత్ర సంఘటనలు పలువురిని భయబ్రాంతులకు గురిచేస్తున్నాయి.. చీకటి పడితేచాలు ఆ కాలనీ ప్రజలంతా భయంతో హడలెత్తిపోతున్నారు.. గ్రామం నలు మూలల నుండి ఇళ్లపై రాళ్ళు పడటం గ్రామస్తులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.. ఊరు ఊరంతా భయంతో కంపించి పోతున్నారు.. అక్కడి ప్రజలకు రాత్రంతా జాగారమే.. దెయ్యమో తెలియదు.. భూతమో తెలియదు.. లేక ఎవరైనా చేతబడి చేశారో ఏమోనని ఆందోళన చెందుతున్నారు.. పెద్దలు, యువకులు ధైర్యంగా రాత్రంతా నిద్ర లేకుండా గస్తీ నిర్వహిస్తున్నారు.. అసలు అక్కడ ఏం జరుగుతుంది..? ఎవరికీ అంతుచిక్కని ఆ వింత సమస్యపై "పెన్ పవర్" దినపత్రికలో నేటి ప్రత్యేక కథనం..మహబూబాబాద్, పెన్ పవర్, ఫిబ్రవరి 11:

-2లో



రేకుల ఇంటిపై రాళ్ళు..

# నిజాంపేటలో..
# రెవెన్యూ పంజా..

## సర్వే నెంబర్ 334 అసైన్డ్ భూముల్లో అక్రమ కట్టడాలు నేలమట్టం..



నిజాంపేట్ 334లో కూల్చివేతలు..

- బాచుపల్లి నిజాంపేట్ 334 ప్రభుత్వ భూమిలో 10 రోజుల వ్యవధిలో 2 సార్లు రెవెన్యూ కూల్చివేతలు..
- ఓ వివాదాస్పద అక్రమ షెడ్డుపై మంగళవారం పోలీసు భద్రతతో చర్యలకు దిగిన అధికారులు..!
- షెడ్డుపై చర్యల సాకుతో పేదలు నివసించే ఇళ్ళు కూల్చేశారని బాధితుల ఆవేదన..!
- స్థానిక నేతల చొరవతో చర్యలకి తాత్కాలిక బ్రేక్.. పాత నిర్మాణాల కూల్చివేతలు ఏంటని ఆగ్రహం..
- ఒక అక్రమ షెడ్డుపై చర్యలు లేకపోగా..! రెవెన్యూ నిర్వాహకంతో పేదలు రోడ్డున పడ్డారు..

-3 లో

## హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్..

# నాంపల్లి నుమాయిష్ డేట్ ఎక్స్‌టెండ్

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగర వాసులకు నుమాయిష్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు గుడ్ న్యూస్ చెప్పారు. నుమాయిష్‌ను మరో రెండు రోజులు పొడిగిస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం 2025, ఫిబ్రవరి 15వ తేదీతో నాంపల్లి నుమాయిష్ ముగియనుంది. ఈ క్రమంలో నుమాయిష్‌ను మరో రెండు రోజులు పొడిగించాలని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌ను మంగళవారం (ఫిబ్రవరి 11) ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు కోరారు. సొసైటీ సభ్యుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సీపీ సీవీ ఆనంద్.. ఎగ్జిబిషన్‌ను రెండు రోజులు పొడిగించుకునేందుకు అనుమతి ఇచ్చారు.

-2 లో



# ముగిసిన నామినేషన్ల ప్రకియ..

## 32 పట్ట భద్రుల, 1 ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నామినేషన్ల తిరస్కరణ




**హైదరాబాద్ పెన్ పవర్:** మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ మంగళవారం( ఫిబ్రవరి 11) ముగిసింది. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 100 మంది నామినేషన్లు వేశారు. అందులో 32 మంది నామినేషన్లు వివిధ కారణాల చేత ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. సరైన ఫార్మాట్ లో ఉన్న 68 మంది

-2 లో

# భయంతో హడలెత్తిపోతున్న గ్రామం..!



మహబూబాబాద్ వడ్డెర కాలనీ



- మొదటి పేజి తరువాయి

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వడ్డెర కాలనీలో గత కొన్ని రోజులుగా రాత్రి ఆరు దాటిందంటే రాత్రి నుండి 12 గంటల వరకు ఇండ్లపై రాళ్ళు, ఇసుక పడటం కాలనీ వాసులు భయాందోళన చెందుతున్నారు..చిమ్మచీకటిలో ఈ రాళ్ళ శబ్దం వారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది.. ఓవైపు లోపల భయం ఉన్నప్పటికీ, గ్రామస్తులు కర్రలు పట్టుకుని రాత్రంతా కాపలా కాస్తున్నారు.. అంతుచిక్కని ఈ సంఘటన కాష్మోరా సినిమాను తలపిస్తుంది.. సాయంత్రం అయిందంటే ఎప్పుడు తెల్లారుతుందని చూసేవారే.. మధ్య రాత్రి బాతురూంకు వెళ్లాలన్నా, బయటికి రాలేక పోతున్నామని, కాలనీ వాసులు మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు... రాళ్ళతో పాటు కాలనీకి చెందిన రాపోలు దర్గయ్య ఇంటి ముందు పసుపు, కుంకుమ, ముగ్గులు, కొబ్బరి కాయలు, దీపం వెలిగి ఉంటుందని, ఇది చూసి తట్టుకోలేక వారు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి వలస వెళ్లారని కాలనీ వాసులు తెలిపారు.. 20 ఏండ్లుగా ఇక్కడ నివాసముంటున్నామని, వడ్డెర కులానికి చెందిన మేము అసలు ఎవరికి భయపడమని, ఇప్పుడు ఈ విచిత్ర ఘటనలతో భయానికి గురవుతున్నామని, అసలు ఏం చేయాలో తోచడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు.. అధికారులు జోక్యం చేసుకుని తమ కాలనీలో సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.. ఇవి మూడ నమ్మకాలుగా కొట్టిపడేయాలా..? నిజమేనని ఊరువదిలి వెళ్ళిపోవాలా..? భయాందోళన చెందుతున్న గ్రామస్తులకు భరోసా కల్పించి భయాన్ని తొలగించాలని స్థానికులు ప్రాధేయ పడుతున్నారు.. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో

నేటి క%శీ%ప్యూటర్ యుగంలోనూ గ్రామస్తులకు నిద్రపట్టకుండా చేస్తున్న ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం విశేషం.. భయంతో వణికి పోవడం, ఇంటికి తాళం వేసి ఊరువదిలి వెళ్ళడం మంచిది కాదని, కావాలనే ఎవరైనా ఇలా చేస్తున్నారా.. ? లేదా ఎందుకు ఇలా జరుగుతుందో..? ఇలా చేయడం వల్ల ఎవరికి లాభమో అంతు చిక్కడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా పోలీస్, ఉన్నతాధికారులు స్పందించి ఈ ప్రాంతాన్ని సందర్శించి అవేర్నెస్ ప్రోగ్రాంలు ఏర్పాటు చేసి, వీరికున్న భయాలను తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు భావిస్తున్నారు.



ఇళ్ళకు తాళంవేసి ఊరు వదిలి వెళ్తున్న గ్రామస్థులు..



ఇంటి ముందు కొబ్బరి కాయలు..

# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ..

- మొదటి పేజి తరువాయి

నామినేషన్లు ఆమోదం పొందాయి. ఇక ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 17 మంది నామినేషన్లు దాఖలు చేయగా.. ఒకరి నామినేషన్ తిరస్కరణకు గురైంది. 16 మంది నామినేషన్లు ఆమోదించారు. ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరించారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో అభ్యర్థుల సమక్షంలో నిర్వహించారు.నియమ నిబంధనలను అనుసరించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరిగిందని ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సరైన ఫార్మాట్లో సమర్పించని నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు.

నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అనంతరం అభ్యర్థుల నుండి అభ్యంతరాలు కోరారు. తిరస్కరణపై అభ్యంతరం వ్యక్తం చేసిన వారి సందేహాలను నివృత్తి చేశారు. తిరస్కరణకు గల కారణాలను వివరంగా అభ్యర్థులకు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ రామన్, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏవో నరేందర్, తహసిల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్.. నాంపల్లి నుమాయిష్ డేట్ ఎక్స్టెండ్

- మొదటి పేజి తరువాయి

దీంతో ఫిబ్రవరి 17వ తేదీ వరకు నాంపల్లి నుమాయిష్ కొనసాగనుంది. ఇప్పటి వరకు నుమాయిష్‌కు వెళ్లని వారు వెళ్లే అవకాశం దక్కింది. ఈ నెల 17 వరకు నుమాయిష్ కొనసాగుతుందని ఎగ్జిబిషన్ సొసైటీ సెక్రెటరీ సురేందర్ రెడ్డి తెలిపారు. 2025, జనవరి 3వ తేదీన నాంపల్లి నుమాయిష్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నుమాయిష్‌ను ప్రారంభించారు. నుమాయిష్‌లో ఈసారి రెండు వేల స్టాళ్లు ఏర్పాటు చేయగా ఎంట్రీ ఫీజును రూ.50గా నిర్ణయించారు. మినీ ట్రైన్ తో పాటు డబుల్ డెక్కర్ బస్సు సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారాంతాలు, సెలవు రోజుల్లో రాత్రి 11 గంటల వరకు ఎగ్జిబిషన్‌కొనసాగుతుంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు లభించే అన్ని రకాల వస్తువులను నుమాయిష్ లోని రెండు వేల స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు. నుమాయిష్ ఎగ్జిబిషన్ ద్వారా వచ్చే ఆదాయంతో సొసైటీ పలు విద్యాసంస్థలను నిర్వహిస్తోంది.


రేకుల షెడ్లను కూల్చివేసిన రెవెన్యూ..

# నిజాంపేటలో... రెవెన్యూ పంజా..

## సర్వే నెంబర్ 334 అసైన్డ్ భూముల్లో అక్రమ కట్టడాలు నేలమట్టం..


నిజాంపేట్ 334లో కూల్చివేతలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** బాచుపల్లి మండలం నిజాంపేటలో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరఢ ఝులిపించారు.. నిజాంపేట్ సర్వే నెంబర్ 334 అసైన్డ్ భూముల్లో వెలసిన నిర్మాణాలపై అధికారులు మంగళవారం మరోసారి కూల్చివేతలు చేపట్టారు.. ఈనెల ఫిబ్రవరి 1న రెవెన్యూ అధికారులు సుమారు 20 నిర్మాణాలు కూల్చివేయగా..! పదిరోజుల వ్యవధిలో మంగళవారం రెండవ సారి అక్రమ కట్టడాలు కూల్చివేశారు.. మంగళవారం ఉదయం మళ్లీ భారీ పోలీసు బందోబస్తు మధ్య అధికారులు బస్తీకి చేరుకొని సుమారు ఆరు నిర్మాణాలతో పాటు కొన్ని షెడ్లు, బేస్మెంట్లను కూల్చి వేశారు. ఇండ్లలోని సామాను ఖాళీ చేయించి మరి కూల్చివేతలు చేపడుతుండటంతో అధికారుల తీరుపై స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు.. కనీసం తమకు సమాచారం ఇవ్వకుండానే కూల్చివేతలు చేపడితే తమ బతుకులు ఏం కావాలని బాధితులు బోరున విలపించారు.. కూలీనాలీ చేసుకుని జీవిస్తున్న తమను ఇలా ఇబ్బందుల పాలు చేయడం తగదని కంటతడి పెట్టుకున్నారు..

- బాచుపల్లి నిజాంపేట్ 334 ప్రభుత్వ భూమిలో 10 రోజుల వ్యవధిలో 2 సార్లు రెవెన్యూ కూల్చివేతలు..
- ఓ వివాదాస్పద అక్రమ షెడ్డుపై మంగళవారం పోలీసు భద్రతతో చర్యలకు దిగిన అధికారులు..!
- షెడ్డుపై చర్యల సాకుతో పేదలు నివసించే ఇళ్ళు కూల్చేశారని బాధితుల ఆవేదన..!
- స్థానిక నేతల చొరవతో చర్యలకి తాత్కాలిక బ్రేక్.. పాత నిర్మాణాల కూల్చివేతలు ఏంటని ఆగ్రహం..
- ఒక అక్రమ షెడ్డుపై చర్యలు లేకపోగా..! రెవెన్యూ నిర్వాహకంతో పేదలు రోడ్డున పడ్డారు..

### ఇంట్లో ఉన్న సామాను బయట పడేసి కూల్చివేతలు..

నిజాంపేట్ సర్వే నెంబర్ 334 ప్రభుత్వ భూమిలో కూల్చివేతలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. కూలిపనిచేస్తూ జీవనం సాగిస్తూ..! కుటుంబాలతో నివసిస్తున్న పేదలను రోడ్డున పడేశారని, ఇంట్లో ఉన్న గృహ పరికరాలు బయట పడేసి మరీ కూల్చివేతలు చేపట్టారని, కనీసం వెళ్ళిపోమ్మని చెబితే, తామే ఖాళీచేసే వాళ్ళమని బాధితులు కంట తడి పెట్టారు.. తమను బలవంతంగా బయటకు తరలించి, విచక్షణా రహితంగా సామాను బయట పడేశారని బాధితులు కన్నీరు మున్నీరుగా విలపించారు.. పేదలను రోడ్డున పడేసిన అక్రమ షెడ్డును మాత్రం అలాగే వదిలేశారని బాధితులు ఆరోపించారు.




ఇంట్లో ఉన్న సామాను బయట పడేస్తున్న రెవెన్యూ సిబ్బంది..




కూల్చివేతలకు పోలీసు భద్రత..

### కొద్దిగా గడువు ఇవ్వండి.. తహశీల్దార్‌తో కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి..

సర్వే నెంబర్ 334 ప్రభుత్వ భూమిలో గత వినాయక చవితి సందర్భంగా తాత్కాలిక షెడ్డును నిర్మించి, నిమజ్జనం అనంతరం, షెడ్డును తొలగించకుండా రెవెన్యూ అధికారులు చేసిన పొరపాటు, పేదలపై వేటు పడిందని స్థానికులు ఆరోపించారు.. మంగళవారం అధికారులు వచ్చింది కూడా షెడ్డును తొలగించడానికే వచ్చినప్పటికీ, పేదల నివాసాలపై దృష్టి మళ్లించారని ఆరోపించారు.. కొత్త నిర్మాణాలు కూల్చివేశారంటే బాగుంది కానీ..! గత 3-4 ఏళ్ళ క్రితమే నిర్మించిన ఇండ్లను సైతం అధికారులు కూల్చివేయడంపై స్థానిక కాంగ్రెస్ నేతలు, రెవెన్యూ తీరుకు అసహనం వ్యక్తం చేశారు.. దీంతో కొద్దిగా గడువు ఇయ్యాలని, ప్రభుత్వ పెద్దలతో తాము మాట్లాడతామని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేయడంతో.. కూల్చివేతలకు తాత్కాలికంగా బ్రేక్ వేశారు.. అయితే సర్వేనెంబర్ 334లో ఇటీవల నిర్మించిన వివాదాస్పద షెడ్డుకి సంబంధించి కూల్చివేతకు వచ్చిన అధికారులను స్థానికులు అడ్డుకోవడంతో. దాని వెనకే ఉన్న పలు ఇండ్లను తొలగించారు..



# గిరిజన బాలికల డిగ్రీ కళాశాలను .. సందర్శించిన న్యాక్‌పీర్ బృందం..

## కళాశాలలో పర్యటించిన న్యాక్‌పీర్ బృందం నిర్వాహకులను అభినందించారు..






**మహబూబాబాద్, పెన్ పవర్, సోమవారం 11:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని "తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను న్యాక్ పీర్ బృందం సభ్యులు సందర్శించారు. కళాశాలకి అందించిన వనరులను గరిష్టంగా వినియోగించుకున్నందుకు గాను బృందం పలు సూచనలతో పాటు, సంతోషం వ్యక్తం చేసింది. అన్ని గదులు, డార్మెటరీలు, ప్రయోగశాలలు, వ్యాయామశాల, లైబ్రరీ, ఆఫీస్, పరీక్షాశాల,, పరీక్షా హాలు, సెంటర్ హాల్‌లను సందర్శించారు. మరింత పరిశోధన ఆధారితంగా అవుట్ గోయింగ్ విద్యార్థులను సిద్ధం చేయాలని నాక్‌పీర్ బృందం చెప్పారు. అనంతరం న్యాక్‌పీర్ బృందం సందర్శన నిష్క్రమణ సమావేశంతో ముగిసింది"ఈ సందర్శన కార్యక్రమంలో చైర్‌పర్సన్ డాక్టర్ ఉపేంద్ర ద్వివేది, లక్నో విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, సభ్య సమన్వయకర్త డాక్టర్ హెచ్.సి. పురోహిత్ డూన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ , సభ్య రాలు డా. జయంతి ముత్తుకుమారస్వామి లు ఈ సందర్శను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎం.బిందు మాధురి – ప్రిన్సిపల్, పి.దివ్య వైస్– ప్రిన్సిపాల్, సతీష్ గౌడ్ –ఓఎస్డీ, ఎస్.లావణ్య –ఐక్యూఏసీ కోఆర్డినేటర్, హరి సింగ్ ఠాకూర్–ఆర్‌సిఓ, నారాయణ్ నాయక్ – డిసిఓ, కె.రాజేందర్ – కాకతీయ యూనివర్సిటీ పరీక్షల అదనపు నియంత్రణాధికారి, డాక్టర్ జి.సంధ్యారాణి ప్రిన్సిపాల్ టిజిటిడబ్ల్యుఆర్‌డిసి జనగాం, పాల్గొన్నారు.

## జీవితాంతం రాజకీయాలకు దూరంగా ఉంటా..

- మొదటి పేజి తరువాయి

రాజకీయంగా పదవుల కోసమే చిరు కలుస్తున్నారని కొందరు విమర్శించారు. అయితే ఈ విమ్మలపై చిరంజీవి ఇవాళ (ఫిబ్రవరి 11) క్లారిటీ ఇచ్చారు. "ఎవరెవరినో కలుస్తున్నాడు.. మళ్లీ రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఎస్తాడేమో.. పెద్దలను కలిసేది పాలిటిక్స్ కోసమే అని కొందరు ప్రచారం చేస్తున్నారు.. సినిమా రంగానికి అవసరమైన సహకారం కోసమే కలుస్తున్నాను. నా లక్ష్యాలు, సేవాభావాన్ని పవన్ నెరవేరుస్తార"ని ఈ సందర్భంగా చిరంజీవి క్లారిటీ ఇచ్చారు.

## రేషన్ కార్డు కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుంటే మీసేవలో అవసరం లేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన లేదా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ వర్గాలు చెబుతున్నాయి. ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, కాబట్టి మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఇదివరకు కూడా తెలిపారు.

**మీసేవ కేంద్రాలు కిటకిట**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించడంతో మీసేవ కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ అధికారులను పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు ఆదేశించడంతో సోమవారం సాయంత్రం నుండి స్వీకరిస్తున్నారు. పలు మీసేవ కేంద్రాల్లో ఉదయం నుండే వరుస కట్టారు. సోమవారం రాత్రి నుండి ఈ వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## సగం ధరకే స్కూటర్లు, టీవీలు, కంప్యూటర్లు, ల్యాప్ టాప్స్: 40 వేల మంది డబ్బులు కట్టిన తర్వాత ఏమైందంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్** కేరళ రాష్ట్రంలో భారీ స్కామ్ వెలుగులోకి వచ్చింది. సగం ధరకే స్కూటర్లు, టీవీలు, కంప్యూటర్లు, ల్యాప్ టాప్స్ అంటూ ప్రజలను మభ్యపెట్టి కోట్ల రూపాయలు కొల్లగొట్టాడు ఓ వ్యక్తి. మోసపోయామని గ్రహించి బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో ఈ స్కామ్ వెలుగులోకి వచ్చింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. మైండ్ బ్లోయింగ్ విషయాలు బయటపడ్డాయి. కోటీ కాదు రెండు కోట్లు కాదు ఏకంగా.. రూ.500 కోట్ల వరకు మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. 30 వేల నుంచి 40 వేల మంది బాధితులు ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధి పోలీసుల వివరాల ప్రకారం.. ఇడుక్కి జిల్లాలోని కుడయత్తూర్‌కు చెందిన 28 ఏళ్ల అనంతు కృష్ణన్ సగం ధరకే స్కూటర్లు, టీవీలు, కంప్యూటర్లు, ల్యాప్ టాప్స్, ఇతర గృహోపకరణాలు అందిస్తామని బంపర్ ఆఫర్ ఇచ్చాడు. మహిళలు కేవలం రూ.60,000కే రూ.1.2 లక్షల ధర గల స్కూటర్‌ను సొంతం చేసుకోవచ్చని నమ్మించాడు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే ప్రచారం చేశాడు. ప్రజల్లో నమ్మకం కోసం స్టార్టింగ్ లో ఆఫర్ ప్రకటించినట్లుగానే కొందరికి సగం ధరలకే స్కూటర్లు, టీవీలు, కంప్యూటర్లు, ల్యాప్ టాప్స్ అందించాడు. దీంతో అనంతుపై ప్రజల్లో నమ్మకం ఏర్పడింది. ఇంకేముంది సగం ధరకే వస్తువులు వస్తుండటంతో పొట్టగట్టుకుని మరీ భారీ సంఖ్యలో ప్రజలు అనంత కృష్ణకు డబ్బులు కట్టారు. కొందరు డబ్బులు లేకున్నా అప్పు చేసి మరీ మనోడి దగ్గర పెట్టుబడులు పెట్టారు. ఇలా కోట్ల రూపాయలు జమ్ చేసిన అనంతు.. ఆ తర్వాత అడ్రస్ లేకుండా పోయాడు. దీంతో ఆందోళనకు గురైన బాధితులు.. చివరకు మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతు కృష్ణన్ పెద్ద ఎత్తున స్కామ్ చేశాడని గుర్తించిన ప్రభుత్వం.. దర్యాప్తు చేపట్టేందుకు స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేసింది.

2025, జనవరి 30న పోలీసులు అనంతును అరెస్టు చేసి.. అతడి బ్యాంక్ ఖాతాలను సీజ్ చేశారు. ఈ స్కామ్ లో 30 వేల నుంచి 40 వేల మంది చిక్కుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ స్కామ్ విలువ రూ. 500 కోట్లుగా పోలీసులు అంచనా వేశారు. ఈ స్కామ్ లో అనంతుతో పాటు అతడికి మరికొందరు సహకరించినట్లు గుర్తించిన పోలీసులు.. వారిని కోసం దర్యాప్తు మొదలుపెట్టారు. ఈ స్కామ్ కేరళ రాష్ట్ర రాజకీయాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

# తెలంగాణలో రూ.150 ఉన్న లైట్ బీరు.. రేట్లు పెంచాక ఎంతకు అమ్ముతున్నారంటే..




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ప్రభుత్వం బీర్ల ధరలను 15 శాతం పెంచింది. సోమవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పెరిగిన ధరలు మంగళవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ఒక్క బీర్ల కేస్ మీద 15 శాతం బేసిక్ ధర పెంచితే, దానికి కనీసం రూ. 250 నుంచి రూ. 280 వరకు వ్యాట్, ఎక్సైజ్ సుంకంతో పాటు వివిధ రకాల పన్నులు జత కలుస్తాయి.

దీంతో రూ.150 ఉన్న లైట్ బీరు రూ.180 వరకు, రూ.160 ధర ఉన్న స్ట్రాంగ్ బీరు ధర రూ.200 వరకు పెరిగింది. అంటే తెలంగాణలో ఒక్కో లైట్ బీర్‌పై 30 రూపాయలు, స్ట్రాంగ్ బీరుపై 40 రూపాయలు ధర పెరిగింది. అంతేకాదు.. పాత స్టాక్‌ఉంటే.. వాటిపై ఎమ్మార్పీ లేబుల్స్‌ను కూడా మార్చి పెంచిన రేటుకు అమ్మాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. రాష్ట్రంలో మద్యం ధరలను ప్రధానంగా బీర్ల ధరలు పెంచాలని లిక్కర్ కంపెనీలు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర మద్యం మార్కెట్‌లో దాదాపు 60 శాతం వాటా ఉన్న మల్టీనేషనల్ బీర్ల కంపెనీ తమకు ప్రస్తుతం చెల్లిస్తున్న బేసిక్ ధర మీద కనీసం 30.1 శాతం అదనపు ధర చెల్లించాలని కోట్ చేసింది. ఈ కంపెనీ డిమాండ్‌నే మిగతా కంపెనీలూ అనుసరించాయి. ఈ నేపథ్యంలోనే రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలోని లిక్కర్ ధరల నిర్ణయ త్రిసభ్య కమిటీ ధరలను15 నుంచి 19 శాతం పెంచేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. 15 శాతం బీర్ బేసిక్ ధర పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. ఇలా తెలంగాణలో బీర్ల ధరలు పెరిగాయి.

ఇప్పుడు రానున్నది వేసవికాలం కావడంతో బీర్ల సేల్స్ మరింత పెరగనున్నాయి. దీనికి తోడు ఐపీఎల్ కూడా రానుంది. దీంతో ఖజానాకు మరింత ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. వాస్తవానికి రాష్ట్రంలో మద్యం ధరలు పెంచొద్దని ముందుగా నిర్ణయం తీసుకున్నప్పటికీ.. పక్క రాష్ట్రాల్లో ధరలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. బీర్ల రేట్లు పెరగడంతో ప్రతినెలా దాదాపు రూ.300 కోట్ల వరకు అదనంగా ఆదాయం వస్తుందని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు.

# మమ్మల్ని కవ్విస్తే ఫలితం తీవ్రంగా ఉంటుంది.. అమెరికాకు కిమ్ వార్నింగ్

- సౌత్ కొరియా జలాల్లో అమెరికా సబ్ మెరైన్ నిలపడంపై ఆగ్రహం
- కొరియా ద్వీపకల్పంలో సైనిక ఘర్షణ జరగొచ్చంటూ హెచ్చరిక
- నార్త్ కొరియా సమీపంలో ఇటీవల అమెరికా, సౌత్ కొరియా నౌకల యుద్ధ విన్యాసాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తర కొరియా భద్రతకు ముప్పు వాటిల్లే చర్యలను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని, తీవ్రంగా ప్రతిస్పందిస్తామని ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ తేల్చిచెప్పారు. అమెరికా తీరుపై తీవ్రంగా మండిపడుతూ.. తమను కవ్విస్తే ఊహించని పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. తమ భూభాగానికి సమీపంలో యుద్ధ విన్యాసాలు జరపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొరియా ద్వీపకల్పంలో సైనిక ఘర్షణకు దారితీసేలా ప్రవర్తిస్తున్నారంటూ అమెరికా, దక్షిణ కొరియాలపై ఆరోపణలు గుప్పించారు. ఇటీవల ఆ రెండు దేశాలు సంయుక్తంగా నిర్వహించిన యుద్ధ విన్యాసాలను కిమ్ తప్పుబట్టారు. తాజాగా దక్షిణ కొరియాలోని బుసాన్ నౌకాశ్రయంలో అమెరికా సబ్ మెరైన్ నిలపడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అమెరికా తన బలాన్ని గుడ్డిగా నమ్ముకుంటోందని, ఉత్తర కొరియా ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని రక్షణ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. అమెరికా ఉన్మాదానికి తాజా పరిస్థితి అద్దం పడుతోందని, ఈ కవ్వింపు చర్యలతో తాము ఆందోళన చెందుతున్నామని ఉత్తర కొరియా రక్షణ శాఖ పేర్కొంది. అమెరికా తీరు వల్ల సైనిక ఘర్షణ తప్పకపోవచ్చని, కవ్వింపు చర్యలకు ప్రతిస్పందించేందుకు తమకున్న హక్కులను వాడుకుంటామని తెలిపింది. ఉత్తర కొరియా చేసిన ఈ హెచ్చరికలపై ఇటు దక్షిణ కొరియా కానీ అటు అమెరికా కానీ ఇప్పటి వరకు స్పందించలేదు. ఢబుసాన్ పోర్టులో అమెరికా అణ్వాయుధ జలాంతర్గామిని నిలిపిన విషయం నిజమేనని దక్షిణ కొరియా అంగీకరించింది. సిబ్బందికి నిత్యావసరాలను అందించేందుకే యూఎస్ఎస్ అలెగ్జాండ్రియా జలాంతర్గామిని పోర్టులోకి అనుమతించినట్లు వివరించింది. సమాచార మార్పిడి కోసమే సబ్ మెరైన్ బుసాన్ పోర్టుకు వచ్చిందన్న ఉత్తర కొరియా ఆరోపణలను తోసిపుచ్చింది. కాగా, అమెరికా నేవీలో యూఎస్ఎస్ అలెగ్జాండ్రియా కీలకమైనదని ఆ దేశ రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి.

## మెయింటనెన్స్ నెలకు రూ.25 వేలు కట్టించుకుంటున్న ఈ గేటెడ్ కమ్యూనిటీలో దొంగలు పడ్డారు..!




**హైదరాబాద్ పెన్ పవర్** 24 గంటలూ నిఘా నీడలో గేటెడ్ కమ్యూనిటీలను కూడా దొంగలు వదిలిపెట్టడం లేదు. హైదరాబాద్ గచ్చిబౌలి పరిధిలోని కొండాపూర్‌లోని వేస్పేల్లా వుడ్స్ విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలో దొంగల ముఠా హల్‌చల్ చేసింది. అర్ధరాత్రి ఈ గేటెడ్ కమ్యూనిటీలోకి ప్రవేశించిన ముఠా విల్లాస్‌లోకి ప్రవేశించి డోర్‌లు బద్దలు కొట్టడానికి ప్రయత్నించారు. అయితే.. డోర్లు ఓపెన్ కాకపోవడంతో ఈ దొంగల యత్నం విఫలమైంది. దీంతో.. ఈ దొంగల ముఠా ఖాళీ చేతులతో వెనుదిరిగి వెళ్లిపోయింది.గేట్స్ దగ్గర సెక్యూరిటీ ఉన్నా దొంగలు ఎలా ప్రవేశించారని ఈ గేటెడ్ కమ్యూనిటీలో విల్లాస్ కొన్న యజమానులు మండిపడుతున్నారు. ప్రతి నెలా మెయింటనెన్స్ పేరుతో 25 వేల రూపాయలు వసూలు చేస్తూ కనీసం సెక్యూరిటీ కల్పించలేకపోతున్న విల్లాస్ వెల్ఫేర్ అస్సోసియేషన్ పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ దొంగల ముఠా గురించి కూడా దొంగల కదలికలు సీసీటీవీలో రికార్డు కావడంతో బయటకు తెలిసింది.సిటీ శివారులోని గేటెడ్ కమ్యూనిటీల్లో కొన్నేళ్ల క్రితం వరుస చోరీలు కలకలం రేపాయి. ఇప్పుడు ఏకంగా.. గచ్చిబౌలి, కొండాపూర్ లాంటి ఏరియాల్లోని గేటెడ్ కమ్యూనిటీలను దొంగలు టార్గెట్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. 2024 జులైలో కూడా నాగోల్ పరిధిలోని పత్తుల్లాగూడలో ఉన్న గోల్డెన్ దివీస్ గేటెడ్ కమ్యూనిటీలోని రెండు ఇండ్ల (విల్లా నంబర్ 22, 89)లోకి అర్ధరాత్రి దుండగులు చొరబడ్డారు. నంబర్ 89లో హేమలత తన కుటుంబ సభ్యులతో కలిసి దైవ దర్శనాలకు వెళ్లగా, ఇంటి తాళాన్ని దొంగలు పగలగొట్టి 50 తులాల బంగారంతోపాటు విలువైన డైమండ్ ఆభరణాలు, రూ.1 లక్ష నగదు ఎత్తుకెళ్లారు. విల్లా నంబర్ 22లో ఎటువంటి వస్తువులు పోలేదని బాధితులు పేర్కొన్నారు.

## పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పిల్ దాఖలు

**హైదరాబాద్ పెన్ పవర్** పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై అభ్యంతరం తెలుపుతూ ఏపీడబ్ల్యూఎఫ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసింది. ఈ పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, మెట్రో రైలు మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), వక్ఫ్ బోర్డు సీఈవోలను ప్రతివాదులుగా పేర్కొంది. పాతబస్తీలో పలు చారిత్రక కట్టడాలు ఉన్నందున, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టడం సరికాదని పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేసింది. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్–2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఆ పిల్‌లో పేర్కొంది. పాతబస్తీ మెట్రో మార్గం సమీపంలోనే చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురానా హవేలీ, మొఘుల్‌పురా వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని తెలిపింది. మెట్రో రైలు నిర్మాణం వల్ల ఈ చారిత్రక కట్టడాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే, మెట్రో రైలు డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాతే ముందుకు వెళ్లాలని, అప్పటి వరకు మెట్రో నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరింది. ఈ పిల్‌పై విచారణను హైకోర్టు ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది.

## రంగరాజన్ పై దాడి హేయం... దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాదులోని చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై రామరాజ్యం సంస్థ సభ్యులు దాడి చేయడం తెలిసిందే. చిలుకూరు ఆలయానికి వచ్చే భక్తులను తమ సంస్థలో చేర్చాలని రామరాజ్యం వ్యవస్థాపకుడు వీరరాఘవరెడ్డి కోరగా, రంగరాజన్ అందుకు నిరాకరించారు. దాంతో రామరాజ్యం సభ్యులు ఆయనపై దాడికి పాల్పడ్డారు. రంగరాజన్ పై దాడిని ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. చిలుకూరు ఆలయ ప్రధాన పూజారి రంగరాజన్ పై దాడి హేయమని, దీన్ని తాను ఖండిస్తున్నానని తెలిపారు.

మనం నాగరిక సమాజంలో ఉన్నాం, భేదాభిప్రాయాలు ఉన్నప్పుడు మర్యాదగా మాట్లాడుకోవడం సబబు... ఎప్పటికీ ఇదే సరైన మార్గం అని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హింసకు తావులేదని, హింస ఏ రూపంలో ఉన్నా అది ఆమోదయోగ్యం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## రూ.3 కోట్ల విలువైన కారును కొనుగోలు చేసిన తెలంగాణ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్




**హైదరాబాద్ పెన్ పవర్:**భారతదేశంలోనే అతి పిన్న వయస్కుడైన ఎమ్మెల్యే అయిన తెలంగాణ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సుమారు రూ.3 కోట్ల విలువైన సరికొత్త ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేశారు. మెర్సిడెజ్ బెంజ్ జీ580 ఈక్యూ ఎలక్ట్రిక్ (%వీవతీషెవంవం దీవఅఓ స్త్ర580 వన%)ను కొనుగోలు చేశారు. ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో మెర్సిడెజ్ బెంజ్ ఈ కారును విడుదల చేసింది. మైనంపల్లి రోహిత్ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున మెదక్ నుండి పోటీ చేసి గెలుపొందారు.మైనంపల్లి రోహిత్ ఈ ఎస్‌యూవీని కొనుగోలు చేయడంతో సామాజిక మాధ్యమంలో వైరల్ అయింది. ఆయన డీప్ బ్లాక్ షేడ్ ఉన్న ఈ కారును కొనుగోలు చేశారు. ఈ ఎలక్ట్రిక్ కారు లుక్ జీ-వాగెన్ ఐస్ వెర్షన్‌ను పోలి ఉంటుంది. ఈ ఎస్‌యూవీకి రెండు 12.3 అంగుళాల డిస్‌ప్లేలు ఉన్నాయి. ఇందులో ఒకటి ఇన్‌స్ట్రుమెంటల్ క్లస్టర్ కోసం, మరొకటి కారు ఇన్ఫోటైన్మెంట్ స్క్రీన్ కోసం ఉంటాయి. ఇందులో ఎలక్ట్రికల్ అడ్జస్టబుల్ సీట్లు ఉంటాయి.మల్టీ జోన్ క్లైమేట్ కంట్రోల్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, హీట్, కూల్ సీట్లు వంటి ఫీచర్లు ఉంటాయి. నాలుగు చక్రాలకు నాలుగు మోటార్లు ఉంటాయి. జీ580 ఈక్యూ 116 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో నడుస్తుంది. ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీని ఒక్కసారి ఛార్జ్ చేస్తే 473 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. ఈ వేరియంట్‌లో ఫాస్ట్ చార్జింగ్ ఫీచర్ ఉంది. కేవలం 32 నిమిషాల్లో ఛార్జ్ చేయవచ్చు. ఈ ఎస్‌యూవీ 0 నుండి 5 సెకన్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు. కారు గరిష్ఠ వేగం గంటకు 180 కిలోమీటర్లు. దీని ఎక్స్ షోరూం ధర రూ.3 కోట్లు.

# రంగరాజన్‌పై దాడి అమానవీయం.. రాముని పేరుపై దాడులు చేస్తే సహించం: మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్ పెన్ పవర్:** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ పరిధిలోని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. రంగరాజన్ ను మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు మంగళవారం నాడు పరామర్శించారు. రంగరాజన్ తండ్రి ఎంవీ సౌందర్ రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై మంత్రి శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రంగరాజన్ పై దాడి అమానవీయ చర్య అని, తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని, నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. రామరాజ్యం పేరిట అరాచకాలు సాగిస్తే సహించేది లేదని, చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచమని ఆదేశిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవుని పేరు, రామును పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని చెప్పారు. రంగరాజన్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఆయన తెలిపారు.

రంగరాజన్ పై దాడి.. అసలేం జరిగింది..?

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై దాడి జరిగింది. శుక్రవారం(ఫిబ్రవరి 7, 2025) ఉదయం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గుంపుగా రంగరాజన్ ఇంటికి వెళ్లి రామరాజ్యం స్థాపనకు మద్దతు ఇవ్వాలని, తమ గ్రూప్ కు ఆర్థిక సాయం చేయాలని, చిలుకూరు ఆలయ బాధ్యతలు తమకు అప్పగించాలని కోరారు. దానికి రంగరాజన్ నిరాకరించడంతో దాడికి దిగారు. దాడిని అడ్డుకోబోయిన రంగరాజన్ కుమారుడిని కూడా కొట్టినట్టు సమాచారం.

తాము ఇక్ష్వాకు వంశస్థులమని, ఆలయ పరిధిలో ఈ గోత్రం ఉన్నవారిని, శాస్త్రం నేర్చేవారిని ఎందుకు గుర్తించడం లేదని రంగరాజన్ ను ప్రశ్నించారు. ఊరికే కోర్టులో కేసులు వేస్తే ఏం లాభమని, తాము చెప్పినట్టు వినాలన్నారు. ఉగాది వరకు టైం ఇస్తున్నామని, రామరాజ్య స్థాపనకు సహకరించకపోతే తాము రామని, వచ్చేవారు వచ్చి పనిచేసుకుని వెళ్తారని హెచ్చరించారు. కాగా.. ఈ ఘటనపై చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వారితో పాటు సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఆలయ ప్రధాన పూజారి రంగరాజన్ స్పందిస్తూ.. తనపై 20 మంది దాడి చేశారని, పోలీసులకు కంప్లయింట్ చేశానని చెప్పారు. ఈ దాడిలో ప్రధాన నిందితుడు వీరరాఘవ రెడ్డితో పాటు మరికొందరిని మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేశారు.

# రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారు, సోదరుడిగా నేనూ అండగా నిలుస్తా!: మంద కృష్ణ మాదిగ





**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ముఖ్యమంత్రికి ఒక సోదరుడిగా తానూ అండగా ఉంటానన్నారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి భాగస్వామ్యమయ్యారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేశారన్నారు. మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, సంపత్ కుమార్, మాదిగ ఉపకులాల ప్రతినిధులు పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక సిఫార్సులపై, ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ల అంశంపై చర్చించారు.

అనంతరం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా తమ పోరాటం కొనసాగుతోందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాదిగలకు న్యాయం చేసేలా జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం చేయకుండా ఆమోదించారని ఆయన అన్నారు. రిజర్వేషన్ శాతం విషయంలో మాత్రం కొన్ని లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు.

కులాల చేర్పులు, మార్పుల్లో లోటుపాట్లపై వినతిపత్రం అందించినట్లు మంద కృష్ణ మాదిగ తెలిపారు. తాము మొదటి నుండి ఏబీసీడీ వర్గీకరణ కోసమే పోరాటం చేస్తున్నామని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణను 4 గ్రూపులుగా చేయాలని కోరినట్లు చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీ గ్రూపులో ఉన్న వర్గాన్ని మొదటి గ్రూపులో చేర్చారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణలోని లోటుపాట్లను ముఖ్యమంత్రి సరిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల వాహనాలను వెనక్కి పంపేస్తున్నారు..!



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ లో బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. దీంతో.. తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. తెలంగాణ, ఏపీ సరిహద్దుల్లో 24 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల వాహనాలను పోలీసులు వెనక్కి పంపుతున్నారు. ఏపీ నుంచి తెలంగాణకు కోళ్ల వాహనం కాదు కదా ఒక్క కోడిని కూడా రానివ్వకూడదని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ నుంచి కోళ్ల వాహనాలను తెలంగాణకు రానివ్వకుండా అడ్డుకోవడం తాత్కాలికమే అయినప్పటికీ ఆంధ్రాలో బర్డ్ ఫ్లూ అదుపులోకి వచ్చేంతవరకూ తెలంగాణకు ఆంధ్రా నుంచి కోళ్ల వాహనాలను రానివ్వకూడదని తెలంగాణ ప్రభుత్వం డిసైడ్ అయినట్లు సమాచారం. ఏపీలోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బర్ల్ ఫ్లూ కలకలం రేగిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల్లోని పలు కోళ్ల ఫారాల్లో వందల సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో ఉమ్మడి గోదావరి జిల్లా వాసుల్లో భయం మొదలైంది. కిలో చికెన్ 30 రూపాయలకే అమ్ముతున్నా కొనేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు.

పెరవలి మండలం కానూరు గ్రామంలో చాలా కోళ్లు చనిపోయాయి. దీంతో.. ఈ గ్రామంలోని పౌల్ట్రీల్లో చనిపోయిన కోళ్ల శాంపిల్స్ సేకరించి పుణె ల్యాబ్ కు పంపించారు. బర్డ్ ఫ్లూ పాజిటివ్ వచ్చింది. దీంతో.. ఏపీలో అధికారులు అప్రమత్తమయ్యారు. తూర్పుగోదావరి జిల్లాలో రెడ్ జోన్ ఏర్పాటు చేశారు. కోళ్లు ఎక్కడ చనిపోతున్నా పశు సంవర్ధక శాఖ అధికారులకు సమాచారాన్ని అందించాలని హై అలర్ట్ జారీ చేశారు.

ప్రజలు కొన్ని రోజులు పాటు చికెన్ తినడం తగ్గించాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి సూచించారు. తణుకు, ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు చుట్టుపక్కల ప్రాంతాల్లో లక్షలాది కోళ్ళు చనిపోయాయి. ఒక్కో కోళ్ల ఫారంలో రోజుకు 10 వేలకు పైగా కోళ్లు చనిపోతున్నాయి. బర్ల్ ఫ్లూ భయంతో చికెన్ సెంటర్లకు ఉమ్మడి గోదావరి జిల్లా వాసులు ఆమడ దూరంలో ఉంటున్నారు.

# నిజమైన ప్రేమ అంటే ఏంటీ..స్వేచ్ఛనా..హక్కునా..నమ్మకమా..?



**హైదరాబాద్ పెన్ పవర్:**హలో లేడీస్ అండ్ జెంటిల్ మెన్ హ్యాపీ వాలంటైన్స్ డే...ఒక చిన్న ప్రశ్న..'ప్రేమంటే ఏంటి ఇదేం ప్రశ్న అంటున్నారా! అయినా పర్లేదు 'అసలు ప్రేమంటే ఏంటి? ప్రేమంటే...ప్రేమంటే...."ఏంటి ఆగిపోయారు?" చెప్పలేం' అంటారా! నిజానికి ఈ క్వశ్చన్ కి పర్ఫెక్ట్ ఆన్సర్ ఇదే అని మీరే కాదు... ఎవ్వరూ చెప్పలేరు. ఎందుకంటే ఒక్కొక్కరి ప్రేమ ఒక్కోలా ఉంటుంది. ప్రేమలో ఒక్కొక్కరి అనుభూతులు ఒక్కోలా ఉంటాయి. ఆ ఎక్స్‌పీరియెన్స్‌లని బట్టి 'ప్రేమంటే ఇదే' అని ఒక అంచనాకి వస్తుంటారు చాలామంది.

నిజానికి ప్రేమంటే ఏంటి?

**ప్రేమించిన మనిషి దూరమైతే ప్రేమని నిందించడం ఎంత వరకు కరెక్ట్?**

ఇష్టాయిష్టాలని కనిపెట్టుకుని మెలగడాన్నే ప్రేమంటారు కొందరు. కష్టసుఖాల్లో తోడుండటాన్ని ప్రేమంటారు ఇంకొందరు. ప్రతి అడుగులోనూ తోడుండటాన్ని ప్రేమగా చెప్తుంటారు. మరికొందరు. అయితే వీటన్నింటి కన్నా 'స్వేచ్ఛ' ముందుంటుంది ప్రేమలో మన అభిప్రాయాలు, ఆలోచనలు, కోరికలు ఒకరి దగ్గర స్వేచ్ఛగా చెప్పుకోగలిగే చనువు ఉన్నప్పుడే అది నిజమైన ప్రేమ. మరి ఆ స్వేచ్ఛ ఎంతమంది పార్ట్‌నర్స్ మధ్య ఉందో ఆలోచించాల్సిన విషయమే..

**స్వేచ్ఛ కావాలి**

నువ్వు ఇది చెయ్యి'.. ఇలా నడుచుకో'. అలా మాట్లాడు. జనరేషన్ ఏదైనా సరే పార్ట్‌నర్స్ మధ్య వాదులాటకి ఎక్కువగా ఇవే కారణాలు అవుతాయి. ఇక ప్రజెంట్ జనరేషన్లో అయితే ఈ రిస్ట్రిక్షన్స్ లిస్ట్ ఇంకాస్త పెరుగుతూ పోతోంది. అయితే మనకి నచ్చిన వ్యక్తి దగ్గర మనం మనలా ఉండే.. మనలా మనం మాట్లాడే, నడుచుకునే స్వేచ్ఛ లేకపోతే అది ప్రేమ ఎలా అవుతుంది. మన పార్ట్‌నర్స్ మనలానే ఆలోచించాలి. మన మనస్తత్వానికి తగ్గట్టు నడుచుకోవాలి అనుకునే స్వభావం ఎందుకు? ఎక్కడ? మొదలవుతుంది.

**ప్రేమంటే హక్కు కాదు..**

ప్రేమని ఒక అధికారంలా ఫీలవ్వడం వల్ల ప్రేమలో స్వేచ్ఛ మాయమవుతోంది. చాలామంది ప్రేమించిన వ్యక్తిపై అన్ని హక్కులూ తమకున్నాయి అనుకుంటున్నారు. ఆ ఎఫెక్ట్ ప్రేమించిన వ్యక్తి లైఫ్ స్టయిల్, ఫ్రెండ్ సర్కిల్, హ్యాబిట్స్, ఇష్టాలు, అయిష్టాలపైనా పడుతుంది. దాంతో తమకి నచ్చినట్టుగా తమ లవ్ లేదా మ్యారేజ్ లైఫ్ ఉండలేకపోతున్నారు చాలామంది. అఫ్కోర్స్ నచ్చిన మనిషి కోసం కొన్ని విషయాల్లో కాంప్రమైజ్ అవ్వడంలో తప్పులేదు. కానీ, మనల్ని మనం పూర్తిగా మార్చుకోవడం ఎంతవరకు కరెక్ట్. పార్ట్ నర్ నాకు నచ్చినట్టుగా నడుచుకోవాలని ఎక్స పెక్ట్ చేయడం ఎంత వరకు కరెక్ట్? అసలు ఎక్సపెక్టేషన్స్ ఏవీ లేకపోతే ఆల్ హ్యాపీసేకదా!

**నమ్మకమే పునాది**


స్వేచ్ఛతో పాటు నమ్మకం, భరోసా కూడా ప్రేమకి బలమైన పునాదులు. ఇవి లేని చోట మనసులో ఎన్ని మేడలు కట్టినా అవి పేకమేడల్లా కూలిపోతాయి. బంధం బలహీన పడుతుంది. ఏ రిలేషన్ అయినా లైఫ్ లాంగ్ హ్యాపీగా సాగిపోవాలంటే పార్ట్‌నర్ పై నమ్మకం భరోసా ఉండాల్సిందే. అందుకే ఈ వాలంటైన్స్ డేకి మీ పార్ట్‌నర్ కి నమ్మకం, భరోసా, స్వేచ్ఛల్ని గిఫ్ట్ గా ఇస్తే ఎలా ఉంటుంది. ఓ సారి ఇచ్చి చూడండి.

**ప్రేమదేం తప్పు?**

ఏవేవో కారణాల వల్ల పార్ట్‌నర్‌తో బ్రేకప్ చేసుకుంటారు. ఆ తర్వాత ప్రేమించిన వ్యక్తుల్ని పక్కనపెట్టి ప్రేమని తిట్టిపోస్తుంటారు కొందరు.. అంతేనా ప్రేమ పేరు చెప్తేనే గుర్రున చూస్తుంటారు. అసలు ప్రేమే లేదంటూ స్టేట్మెంట్స్ పాస్ చేస్తుంటారు. కానీ, అక్కడ తప్పు ప్రేమది కాదు. ప్రేమించిన వ్యక్తులు, ఎదురైన పరిస్థితులది. కొన్ని సార్లు ఆ బ్రేకప్‌కి మీ బిహేవియర్ కూడా కారణం అయ్యిండొచ్చు. అవన్నీ పక్కనపెట్టి ప్రేమను దోషిగా చేయడం ఎంత వరకు కరెక్ట్. ప్రేమ లేదంటూ ఆ బ్యూటిఫుల్ రిలేషన్ కి సెకండ్ ఛాన్స్ ఇవ్వకపోతే ఎలా అందుకే ప్రేమకి ఇంకో ఛాన్స్ ఇవ్వండి.

**శివరాత్రి ముందే సమ్మర్ మొదలైంది..**

# హైదరాబాదీలు బీ అలర్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఫిబ్రవరి నెల మొదలైందో లేదో.. అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. మామూలుగా అయితే.. శివరాత్రి తర్వాత ఎండలు మొదలవ్వాలి కానీ... ఈ ఏడాది 10 రోజుల ముందే సమ్మర్ మొదలైంది. ఉదయం పూట వాతావరణం కాస్త చల్లగానే ఉంటున్నప్పటికీ 9 గంటలు దాటగానే భానుడు ఉగ్రరూపం చూపిస్తున్నాడు. ఇరు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ వాసుల మాడు పగిలిపోయే వార్త ఒకటి తెలుస్తోంది... హైదరాబాద్ లో ఎండలు మండిపోనున్నాయి. హైదరాబాద్ లో శివరాత్రికి ముందే ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలు టచ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సమాచారం. ఈ మేరకు వాతావరణ శాస్త్ర నిపుణులు అంచనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

**హైదరాబాద్ లో తీవ్ర వేడిగాలులు:**

హైదరాబాద్ లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతతో తీవ్రమైన ఎండ, వేడిగాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 20 వరకు ఇదే పరిస్థితి ఉంటుందని తెలుస్తోంది. ఫిబ్రవరి 20 తర్వాత పరిస్థితిలో కాస్త మార్పు ఉంటుందని.. ఎండలు, వేడిగాలుల నుండి కాస్త రిలీఫ్ దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది.

**పెరిగిన ఉష్ణోగ్రతలు:**

గత కొన్ని రోజులుగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సోమవారం ( ఫిబ్రవరి 10, 2025 ) ఆదిలాబాద్‌లో అత్యధికంగా 37.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా.. హైదరాబాద్ లో అత్యధికంగా 35.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయ్యింది. సమ్మర్ సీజన్ కి 10రోజుల ముందే తీవ్రమైన వేడిగాలుల పరంపర మొదలైన క్రమంలో హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. బయటికి వెళ్లే సమయంలో స్కార్ఫ్ లు, గొడుగులు తీసుకొని వెళ్లాలని.. డీహైడ్రేషన్ కి గురి కాకుండా వీలైనంత ఎక్కువ నీళ్లు తాగాలని సూచిస్తున్నారు అధికారులు.

# బాసర ఆలయంలో త్రిపుర గవర్నర్ ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ పెన్ పవర్:**నిర్మల్‌త్రిపుర గవర్నర్ ఇంద్ర సేనా రెడ్డి బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరిలో పుణ్యస్నానం ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. అయన ఆలయ అధికారులు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద పండితులు అమ్మవారి హారతి, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. తరువాత అయన బాసర ఆలయ సమీపంలో ప్రతి సంవత్సరం నిర్వహించే బ్రహ్మీ తీర్థం లో పాల్గొన్నారు.

# మార్కెట్లో రక్తపాతం.. రూ.10 లక్షల కోట్లు ఆవిరి.. ఇన్వెస్టర్లు ఏం చేయాలి..?

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇండియన్ స్టాక్ మార్కెట్లు రక్తపాతాన్ని తలపిస్తున్నాయి. వరుసగా 5 రోజులుగా దారుణంగా ఫాల్ అవుతూ ఇన్వెస్టర్ల సంపదను ఆవిరి చేస్తున్నాయి. మంగళవారం (ఫిబ్రవరి11) బ్యాంక్, మెటల్, ఐటీ, ఆటో స్టాక్ల లో భారీ సెల్లింగ్ రావడంతో నిఫ్టీ, సెన్సెక్స్ భారీ నష్టాలను చవిచూశాయి. %BSE Sensex% 1018.2 పాయింట్లు నష్టపోయి 76293 దగ్గర ముగిసింది. ఇక ఫ్టీ 309 పాయింట్లకు పైగా నష్టపోయి కీలకమైన 23,000 సపోర్ట్ లెవల్ కిందికి వచ్చేసింది.



ఇవాళ్టి ట్రేడింగ్ లో స్మాల్ అండ్ మిడ్ క్యాప్ ఇండెక్స్ లు దారుణంగా పడిపోయాయి. స్మాల్ క్యాప్ 3.9%, మిడ్ క్యాప్ 3.5% నష్టపోవడంతో పోర్ట్ ఫోలియోలు నష్టాలను చవిచూశాయి.

బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 9.87 (దాదాపు) 10 లక్షల కోట్లు పడిపోయి రూ.407.95 లక్షల కోట్లకు చేరుకుంది. HDFC Bank, ICICI Bank, Kotak Mahindra Bank లు దాదాపు 3 శాతానికి పైగా పడిపోయి సెన్సెక్స్ ఫాల్ కు 270 పాయింట్లు కంట్రిబ్యూట్ చేశాయి.

మార్కెట్ ఫాల్ కు కారణాలు:

**కొనసాగుతున్న ట్రంప్ టారిఫ్ హెచ్చరికలు:**

యూఎస్ టారిఫ్ హెచ్చరికలతో ప్రపంచ మార్కెట్లు అతలాకుతలం అవుతున్నాయి. స్టీల్, అల్యూమినియం ఇంపోర్ట్స్ పై 25 శాతం టారిఫ్ లు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో గ్లోబల్ మార్కెట్లలో సెల్ ఆఫ్ కొనసాగుతోంది. మార్చి 4 నుంచి కొత్త టారిఫ్ లు ( 25%) అమలవుతాయని వైట్ హౌస్ అధికారిక వర్గాల సమాచారం.

**స్మాల్, మిడ్ క్యాప్ కంపెనీల SIPల పై ఆందోళనలు:**

సోమవారం (ఫిబ్రవరి10) ఐసీఐసీఐ ప్రముఖ ఫండ్ మేనేజర్ ఎస్.నరేన్ చేసిన హెచ్చరికలతో స్మాల్, మిడ్ క్యాప్ ఇండెక్స్ లు ఘోరంగా పతనం అయ్యాయని చెప్పొచ్చు. స్మాల్ అండ్ మిడ్ క్యాప్ కంపెనీలలో పెట్టుబడి పెట్టే కాస్త ఆలోచించాల్సిన సమయం వచ్చిందని, 2008-10 లో వచ్చిన ఫాల్ తర్వాత అంత పెద్ద కఠిన పరిస్థితులు 2025లో స్మాల్, మిడ్ క్యాప్ కంపెనీల విషయంలో చూడవచ్చు అని ఆయన హెచ్చరించడం, SIP చేసేవాళ్లు కాస్త ఆలోచించడం మంచిదని చెప్పడంతో ఈ సెక్టార్లు ఘోరంగా ఫాల్ అవుతున్నాయి.

**తగ్గని FII ల అమ్మకాలు:**

ఫారెన్ ఇన్వెస్టర్లు ఇండియన్ మార్కెట్ల నుంచి వరుసగా అమ్మకాలు జరుపుతున్నారు. ఈ ఏడాదిలో దాదాపు 86 వేల 314 కోట్ల రూపాయల అమ్మకాలు జరిపారు. అంటే భారత మార్కెట్ నుంచి పెట్టుబడులు వెళ్లిపోతున్నాయి. దీంతో మార్కెట్లో సెల్ ఆఫ్ తగ్గడం లేదు.

%ూశ్రీంశీ =ఝు% :- అగ్గిపెట్టె సైజు గది.. అద్దె 25 వేలా..?

**రూపాయి పతనం.. డాలర్ ఇండెక్స్, బాండ్ ఈల్డ్స్ పెరగడం:**

బాండ్ ఈల్డ్స్ పెరగుతుండటంతో ఇండియాలో అమ్మి బాండ్స్ లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్స్ 4.495 శాతం పెరిగాయి. అదే విధంగా డాలర్ ఇండెక్స్ పెరగడంతో ఇండియాలో అమ్మకాలు పెరుగుతున్నాయి. డాలర్ ఇండెక్స్ 108.36 దగ్గర ట్రేడ్ అవుతోంది. రూపాయి పడుతుండటంతో డాలర్, బాండ్స్ లో రిటర్న్స్ ఎక్కువగా ఉండటంతో పెట్టుబడులు తరలిపోతున్నాయి. మరో విషయం ఏమిటంటే.. ఒకవైపు రూపాయి పతనంతో సరైన లాభాలు రాని పరిస్థితుల్లో.. లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ ఇండియాలో ఉండటం కూడా ఫారెన్ ఇన్వెస్టర్ల అమ్మకాలకు కారణం అని చెప్పవచ్చు. ఈ ట్యాక్స్ లతో వచ్చిన లాభం డాలర్, బాండ్స్ తో పోల్చితే తక్కువగా ఉండటం గమనార్హం.

**ఇన్వెస్టర్లు ఏం చేయాలి:**

మార్కెట్ బుల్ ఫేజ్ లో ఉన్నపుడు ఉత్సాహంగా పెట్టుబడి పెట్టిన రిటైల్ ఇన్వెస్టర్లు.. భారీ పతనంతో కనీసం 20 నుంచి 40 శాతానికిపైగా నష్టాలు చవిచూస్తున్నారు. ముఖ్యంగా కరోనా తర్వాత వచ్చిన బుల్ మార్కెట్ లో ఎంటరైన ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు ఇలాంటి బిగ్ ఫాల్ ను చూసి ఉండరు. అందుకోసం భారీ నష్టాలను చూసి ఆందోళన చెందడం సహజం. అయితే పోర్ట్ ఫోలియోలు భారీ నష్టాల్లో ఉన్న సమయంలో అమ్మకాల వలన మరింత నష్టపోయే చాన్స్ ఉంది. మళ్లీ మార్కెట్ లో రివైవల్ స్టార్ అయ్యే వరకు వేచి చూడటం మంచిదని అనలిస్టుల సలహా. అదే విధంగా పడుతున్నాయి కదా.. యావరేజ్ చేద్దాం అనే ధోరణి కూడా సరైనది కాదు.

మార్కెట్లు రివర్సల్ స్టార్ట్ అయ్యే వరకు .. అదే విధంగా గ్లోబల్ గా ఉన్న అనిశ్చితి తగ్గే వరకు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మొత్తం స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టకుండా.. ప్రత్యామ్నాయంగా గోల్డ్, ఈటీఎఫ్, ఫిక్స్ డ్ డిపాజిట్లు మొదలైన వాటిలో కొంత మేరకు పెట్టుబడి పెట్టడం సేఫ్ అని అంటున్నారు. అదే విధంగా ఒకవేళ ఇన్వెస్ట్ చేయాలంటే సేఫ్ సైడ్ ఆప్షన్ లార్జ్ క్యాప్స్ అని.. అది కూడా బల్క్ ఇన్వెస్ట్ మెంట్ కాకుండా స్లోగా అక్యుములేట్ చేయాలని చెబుతున్నారు. లాంగ్ టర్మ్ విజన్ ఉంటేనే స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్ మెంట్ గురించి ఆలోచించాలని ఎనలిస్ట్ ల సూచన.

## తెలంగాణలో... బీజేపీలో చేరిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు

**బీజేపీలో చేరిన మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ**

**సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్ కూడా బీజేపీలో చేరిక**

**వారిని బీజేపీలోకి ఆహ్వానించిన ఎంపీ డీకే అరుణ**



**హైదరాబాద్ పెన్ పవర్:**స్థానిక ఎన్నికల వేళ తెలంగాణలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎంపీ సీతారాం నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కల్యాణ్ నాయక్ నేతృత్వంలో తాజాగా ఇద్దరు కాంగ్రెస్ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఢిల్లీలోని తన నివాసంలో పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ ఉన్నారు. కష్టపడి పనిచేస్తే తప్పక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై కమలం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఇక రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అరుణ మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు పథకం తప్పితే, కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ కూడా సరిగా అమలు కావడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇటీవల చేపట్టిన కులగణన తప్పులతడకగా ఉందని విమర్శించారు. బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అరుణ జోస్యం చెప్పారు.

## అవాక్కయ్యారా : అగ్గిపెట్టె సైజు గది.. అద్దె 25 వేలా..?






**హైదరాబాద్ పెన్ పవర్:**ఇల్లు అంటే సహజంగా ఓ సింగిల్ బెడ్ రూం లేదంటే డబుల్ బెడ్ రూం.. అదే బ్యాచిలర్స్ గది అంటే మినిమంలో మినిమం ఓ హాలు, వంట గది, బాల్కనీ ఊహిస్తాం.. ఇప్పుడు మీరు వినబోయేది.. చూడబోయే బ్యాచిలర్ ఇంటిని చూస్తే నిజంగా అవాక్కవుతారు. ఇది గది అంటారో.. ఇల్లు అంటారో కూడా అర్థం కాదు. వాస్తవంగా అయితే ఓ ఇంట్లోని స్టోర్ గది.. వేస్ట్ మెటీరియల్ వేయటానికి ఉపయోగించే గది అనుకోవచ్చు.. అలాంటి గదికి ఏకంగా 25 వేల రూపాయల అద్దె వసూలు చేస్తున్నారు. ఇది ఎక్కడో కాదు.. మన బెంగళూరు సిటీలోనే.. ఇంటర్నెట్ లో వైరల్ అయిన ఈ స్టోరీ చూద్దామా..

బెంగళూరు సిటీలోని వైట్ ఫీల్డ్ ఏరియాకు సమీపంలో ఉన్న బిల్డింగ్ అది. అందులో ఓ అగ్గిపెట్టె సైజులో ఉన్న గది. పొడవు 10 అడుగులు, వెడల్పు నాలుగు అడుగులు మాత్రమే. రెండు చేతులు చాపితే.. గదిలోని రెండు గోడలు టచ్ అవుతున్నాయి. కాళ్లు, చేతులను చాపితే పొడవుగా రెండు గోడలు తాకుతున్నాయి. ఇక బాల్కనీ అంటారా ఓ మనిషి హాయిగా నిల్చోవటానికి కూడా వీలులేనంత స్థలం. రెండు, మూడు బకెట్లు పెడితే సరిపోయేంత స్థలం. అది బాల్కనీ అంట. ఇంత చిన్న గదికి అద్దె 25 వేల రూపాయలు అంట.

ఇంటర్నెట్ లో వైరల్ అయిన ఈ వీడియోను అభిషేక్ సింగ్ అనే వ్యక్తి పోస్ట్ చేశారు. అతని స్నేహితుడు ఐటీ జాబ్ రావటంతో బెంగళూరు షిఫ్ట్ అయ్యాడు. బెంగళూరు సిటీలోని తాను ఉండే ఇంటిని వీడియోలో తన స్నేహితుడికి చూపించడగా రికార్డ్ చేసి.. తన ఇన్ స్టాలో పోస్ట్ చేశాడు అభిషేక్ సింగ్. దీంతో వైరల్ అయింది.

ఈ వీడియోపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. బెంగళూరు సిటీనా మజాకా.. సిటీలో ఉండాలంటే ఈ మాత్రం అద్దె భరించాల్సిందే అని కొందరు అంటుంటే.. బెంగళూరు సిటీలో బతకలేం అని మరికొందరు అంటున్నారు. బెంగళూరు సిటీలో ఫ్యామిలీకి ఇల్లు కావాలంటే లక్ష రూపాయలు అద్దె ఉంటుందా అని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. బెంగళూరులో ఉద్యోగం అంటే ఇంటి అద్దెల కోసమే ఉద్యోగం చేయాలా అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఏదిఏమైనా బెంగళూరు సిటీలో అద్దె ఇల్లు అంటేనే భయపడిపోతున్నారు.